ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -166 పేజీలు - 08 వెల - 04/-

మంగళవారం 8 ఏప్రిల్ 2025



# సామాన్యులకు షాక్....

**భారీగా గ్యాస్ ధరల పెంపు!**

**వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచిన కేంద్రం**

**ఈ మేరకు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటన**

**ఉజ్వల పథక లబ్ధిదారులు, జనరల్ కేటగిరీ ఇద్దరికీ ఈ ధరలు వర్తింపు**

**న్యూఢిల్లీఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కొ సిలండర్‌పై రూ. 50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు.మిగతాది 2లో...

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

## 200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం

**ప్రతి నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి**

**ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు**

**జూన్ 15నకుప్పంలో ప్రారంభం**

**హెల్త్‌పై సిఎం చంద్రబాబు వివరణ**



అమరావతిఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి : అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రలు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం.. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.. ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు.

మిగతా 2లో

# యువతకు ఉద్యోగాలుఇవ్వండి




**: రాహుల్ గాంధీ**

**ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ**

**బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత**

**తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్**

# అడవి తల్లి బాటతో






## గిరిజన గ్రామాలకు మహర్ధశ

**అల్లూరి జిల్లా లో గిరిజనాభివృద్ధికి శ్రీకారం**

**చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు.

**రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి**

**ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ**

# మిథున్ రెడ్డికి సుప్రీంలో ఊరట

**తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దు**

**-పోలీసులకు సుప్రీం ఆదేశాలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది.. మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది.. మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది..మిగతాది 2లో...

# 'పానికన్' గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**




# ఆక్వా రంగం సంక్షోభంలో ఉంటే చంద్రబాబు నిద్రపోతున్నారా

**జగన్ ఆగ్రహం**

**ఊరికే లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు:**

**చంద్రబాబుపై జగన్ విమర్శలు**

**ట్రంప్ టారిఫ్ వార్**

**ఏపీలో ఆక్వా రంగం దెబ్బతింటోందంటూ కేంద్రానికి చంద్రబాబు లేఖ**



అమరావతిఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి : ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అంటూ సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? అని మండిపడ్డారు.

మిగతా 2లో

# హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహారణ

**ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం**

**కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్**

**పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**

**టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ**



హైదరాబాద్, ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు.

మిగతా 2లో

# సామాన్యులకు షాక్...

## భారీగా గ్యాస్ ధరల పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

: పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# యువతకు ఉద్యోగాలుఇవ్వండి

ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :



బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు- వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీ-స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటు-న్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తెలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు. పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వాహనం ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందన్నారు సీఎం చంద్రబాబు.. మొత్తం 27 పరీక్షలు మొబైల్ వ్యాన్ ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేశాం.. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు-, బిల్ గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్ టెక్ పార్క్ సహకరిస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10 ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం.. క్యాన్సర్ కు ఇప్పటికే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ను నియమించాం.. హెల్తీ వెల్తీ హ్యాపీ ఏపి మా ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నాం.. అన్నారు.

# ఆక్వా రంగం సంక్షోభంలో ఉంటే చంద్రబాబు నిద్రపోతున్నారా

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ టారిఫ్ ల ప్రభావం ఆక్వా రంగంపై పడుతోందని, కేంద్రం చర్యలు తీసుకోవాలంటూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడంపై జగన్ స్పందించారు.రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? అని జగన్ నిలదీశారు. ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? అని విమర్శనాస్త్రాలు సంధించారు.“100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200- 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. కోవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80-90 వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64 వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54 వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు” అంటూ జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు.

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ

డుంబ్రిగూడ ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :

గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట’ పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

# హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే పక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

న్యూఢిల్లీ,/అమరావతిఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :

మిథున్ రెడ్డి తరపున వాదనలు వినిపించారు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి.. ఈ పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది.. కాగా, మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు మిథున్ రెడ్డి.. కాగా, మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు మిథున్‌రెడ్డి.. ఆ పిటిషన్‌పై విచారణ సమయంలో సీఐడీ తరుపు న్యాయవాది మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని హైకోర్టుకు తెలియజేశారు.. ఎంపీ మిథున్‌రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని చెప్పుకొచ్చారు.. దీంతో, ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.. మరోవైపు.. మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయనే ప్రచారం జరిగిన తరుణంలో.. ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. ఆ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరగడంతో పాటు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు..

--------------

# ‘పానికన్’ గా ఉండొద్దు

**: ట్రంప్ ఆసక్తికర ట్వీట్**

**ప్రపంచ దేశాలపై వాణిజ్య సుంకాలు పెంచిన ట్రంప్**

**సొంత దేశంలోనే తీవ్రస్థాయిలో నిరసనలు**

**అమెరికన్లకు హితవు పలుకుతూ ట్వీట్**

న్యూఢిల్లీ,ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :



రెండో పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్ లు పెంచడం ద్వారా సంచలనం సృష్టించారు. అయితే, ప్రపంచ దేశాల మాట అటుంచితే, సొంత దేశంలోనే ట్రంప్ విధానాలపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గత కొన్ని రోజులుగా అమెరికా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేపడుతున్నారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు. “ఎప్పుడో దశాబ్ద కాలం కిందట చేయాల్సిన పని ఇది... ఆ పనిచేసేందుకు ఇప్పుడు మన ముందు అవకాశం నిలిచింది. ఇలాంటి సమయంలో బలహీనులుగా మారొద్దు. మూర?ంగా తయారు కాకండి... పానికన్ (బలహీనులు, మూరు?లు ఉండే కొత్త పార్టీ)గా ఉండకండి. బలంగా, ధైర్యంగా, ఓపికగా ఉండండి... ఫలితం ఎంత గొప్పగా ఉండబోతోందో చూడండి” అంటూ ట్రంప్ ట్వీట్ చేశారు. కాగా, ట్రంప్ చైనాపై అదనంగా మరో 50 శాతం టారిఫ్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చైనాపై 34 శాతం టారిఫ్ విధించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 8 ఏప్రిల్ 2025

## గ్రామ/వార్డు సచివాలయ ద్వారా చేపట్టిన సర్వే ప్రక్రియను పూర్తి చేయండి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 07:** గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హోం మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్ తదితర చేపట్టిన సర్వేలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హోం మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా సర్వేలపై పాలసీ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని పెండింగ్లో ఉన్న సర్వేను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1, 27,813 మంది వర్క్ ఫ్రం హోం సంబంధించి పెండింగ్లో ఉందన్నారు. బేతంచెర్లలో 10 వేలు, నంద్యాల అర్బన్ లో 11,960 డోన్ లో 7,553 కొలిమిగుండ్లలో 6,981 కోయిలకుంట్లలో 5,684 ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, అవుకు, పాణ్యం, సిరివెళ్ల, బనగానపల్లి తదితర మండలాలలో 4 వేలకు మించి వర్క్ ఫ్రం హోం ఎంప్లాయిస్ సర్వే పెండింగ్ ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్, సిటిజన్స్ కు సంబంధించి 2,832 మంది పెండింగ్లో ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న డేటాను వెంటనే పూర్తి చేసేలా డి ఎల్ డి ఓ లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేత ప్రశంసా పత్రం అందుకున్న

# సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫి

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 07:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఎర్పాటు చేసిన సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవింద రెడ్డి ఆధ్వర్యంలో చాల సంవత్సరాల నుంచి రెడ్ క్రాస్ కు సేవలు అందించినందుకు గాను మరియు ప్రతి సంవత్సరము మహాశివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గుర్తింపుగా నేడు సామాజిక కార్యకర్త డోన్ పి మహమ్మద్ రఫి కు రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్, పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజ్ మరియు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతు మీద అభినందించి సేవా సర్టిఫికెట్ అందుకున్నారు.అలాగే డోన్ పట్టణం లో నివసిస్తున్న డాక్టర్ పి.సుల్లన్న కుమారుడు పి.మహమ్మద్ రఫి గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన భారత దేశ స్వతంత్ర్య సమరయోధుల మరియు శాస్త్రవేత్తల, సంఘసంస్కర్తల జయంతులు , వర్ధంతుల గురించి నియోజకవర్గంలోని స్కూల్స్ విద్యార్థులకు, ప్రజలకు తెలియజేస్తూ విద్యార్థుల్లో వారి యొక్క స్ఫూర్తిని నింపుతూ ప్రజలను విద్యార్థులను చైతన్య పరుస్తూ విద్యార్థులకు అరోగ్యం పై వాతవరణ కాలుష్యం,పై అలాగే బయటదొరికే ఫాస్ట్ ఫుడ్స్ ఆహారం, కల్తీ ఆహార పదార్థాల పై అవగాహణ, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన



ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలని విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలనిస్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలిపారు. ఎక్కువగా వాడటం ద్వారా జ్ఞాపకశక్తి తగ్గడం, అసహనం, చిరాకు లాంటి పలు రకాల సమస్యలతో పాటు అది వారి మానసిక, శారీరక ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందనిమరణించిన తర్వాత నేత్రదానం, బ్రెయిన్ డెడ్ ,యాక్సిడెంటు అయినటువంటి కేసులలో అవయవాల దానం చెయ్యవచ్చు. ప్రస్తుత సమాజంలో అవయవదానం అవసరం చాలా ఎక్కువ అగుచున్న తరుణంలో ప్రజల్లో విశృత స్థాయిలో అవగాహణ అవసరమన్నారు.ఆడ మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపడం నేరమేనని తెలియజేశారు. ఆడబిడ్డలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం. అలాగే బాల్య వివాహాలు చేయకూడదని తెలియజేశారు. పిల్లలతో పని చేయించడం చట్టరిత్య నేరం. పిల్లలను బడిలో చేర్పించాలి. బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ కేంద్రానికి సమాచారం అందించాలని విద్యార్థులకు, ప్రజలకుఅవగాహణ కల్పిస్తున్నారు. మూఢకమ్మకాలపై ,ఓటు హక్కు వినియోగం పై లింగ నిర్ధారణ నివారణ చట్టాలపై,పల్స్ పోలియో పై పాఠశాలల్లో,కాలేజీల్లో విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాలు చేస్తూ మరియు పత్రికల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ ప్రజలకుఅవగాహణ కల్పిస్తూ సమాజంలో తమ వంతు సామాజిక భాద్యతగా చేస్తున్న సేవలకు రెడ్ క్రాస్ గుర్తించి 07 04-2025 కర్నూల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు జరిగిన సమావేశంలో,జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ,రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ కు కర్నూల్ యం పి బస్తిపాటి నాగరాజ్ కి ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవింద రెడ్డి చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ అవార్డు పొందటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రశంసా పత్రం పొందడం మరింత బాధ్యతను పెంచిందని ప్రజలకు సేవచేయడం తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తామని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు, శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తలు చేసిన సేవలే ఈనాడు మనం ఇంత సంతోషంగా , స్వేచ్ఛగా జీవిస్తున్నాం. కావున వారిని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహించి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# 16 మంది రైతులకు డి నోటిపై పత్రాల పంపిణీ.

### -దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం.-జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 07:** చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 16 మంది రైతులకు డీనోటిపై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిపై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి16 మంది రైతులకు డి నోటిపై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 ఏ 1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిపై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు.దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన 16 మందికి కలెక్టర్ డి నోటిపై పత్రాలను అందజేశారు. అందులో బండిఆత్మకూరు మండలం, బి.కోడూరు గ్రామ నివాసి బి.రామకృష్ణారెడ్డి, సన్నాఫ్. ఈశ్వర్ రెడ్డి, సర్వే నంబరు.13/1సి/2ఎలో 0.07 ఎకరాలు, బండిఆత్మకూరు మండలం, ఎర్రగుంట్ల గ్రామ నివాసి మహేంద్రనాథ్ రెడ్డి, సన్నాఫ్.వెంకటసుబ్బారెడ్డి, సర్వే





నంబరు.159/1లో 0.30 ఎకరాలు, మిడ్తూరు మండలం, నాగలూటి గ్రామ నివాసి బి.వెంకటరమణరెడ్డి, సన్నాఫ్. తిరుపాల్ రెడ్డి, సర్వే నంబరు.163లో 4.08ఎకరాలు, మిడ్తూరు మండలం, దేవనూరు గ్రామ నివాసి జంగం సరస్వతి, వైఫ్ ఆఫ్.నాగ రాజేశ్వరయ్య, సర్వే నంబరు.513/ఎ1లో 3.05 ఎకరాలు, పాములపాడు మండలం, మిట్టకందాల గ్రామ నివాసి ఎ.విజయసింహారెడ్డి, %o/శీ%.చెన్నారెడ్డి, సర్వే నంబరు.215లో 9.96 ఎకరాలు, పాములపాడు మండలం, భానుముక్కల గ్రామ నివాసి చెన్నారెడ్డి నాగిరెడ్డి , సన్నాఫ్.శేషిరెడ్డి, సర్వే నంబరు.95/ఎ2లో 5.20 ఎకరాలు, పాములపాడు మండలం, భానుముక్కల గ్రామ నివాసి సిరిగిరి చంద్రశేఖర్, సన్నాఫ్ ఫ్.శంకరయ్య, సర్వే నంబరు.496/ఎలో 3.75 ఎకరాలు, పాములపాడు మండలం, పాములపాడు గ్రామ నివాసి ఎ.హరిసర్వోతమ్మ రావు, %o/శీ%.నాగ భూషణ్ రావు, సర్వే నంబరు.319/క్యూ1 లో 3.17 ఎకరాలు, నందికొట్కూరు మండలం, మద్దిగట్ల గ్రామ నివాసి కె.జనార్ధన్, సన్నాఫ్. కె.నారాయణ, సర్వే నంబరు.81/ఎ1లో 3.55 ఎకరాలు, నందికొట్కూరు మండలం, మద్దిగట్ల గ్రామ నివాసి బంగారు కృష్ణవేణి, వైఫ్ ఆఫ్ .హరిప్రసాద్ రెడ్డి, సర్వే నంబరు.81/ఎ2లో 3.13 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి ఎస్.వామ సముద్రం, %o/శీ%.రామకృష్ణ, సర్వే నంబరు.244డిలో 1.46 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి బి.తులసి, %a/శీ%.శ్రీధర్, సర్వే నంబరు.244డిలో 4.02 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి బి.మల్లిక, డాటర్ ఆఫ్ .ఈశ్వర్ రెడ్డి, సర్వే నంబరు.244డిలో 1.27 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, తంగడంచ గ్రామ నివాసి వి.లక్ష్మీ దేవమ్మ వైఫ్ ఆఫ్ రామకృష్ణ రెడ్డి, సర్వే నంబరు.244డిలో 1.30 ఎకరాలు, జూపాడుబంగ్లా మండలం, 80-బన్నూరు గ్రామ నివాసి భాస్కర రాముడు సర్వే నంబరు.484ఎలో 0.37 ఎకరాలు, 484బిలో 1.27 ఎకరాలు, రుద్రవరం మండలం, పేరూరు గ్రామ నివాసి శీలం భాస్కర్ రెడ్డి, సన్నాఫ్. పెద్దసంజీవ, సర్వే నంబరు.166లో 0.75 ఎకరాలకు డి నోటిపై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

## వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 07:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరింటెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో అనగా ఉ.10 నుండి సా.4 గం.ల నాలుగు వరకు ఇంటిపట్టున ఉండాలని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వంటివి తీసుకువెళ్లాలని ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లటి నిమ్మరసం లేదా కొబ్బరినీరు లేదా చల్లటి నీరు త్రాగాలని, ఎక్కువగా ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని మరియు ఓఆర్ఎస్ ద్రావణన్ని తాగాలని, మంచినీరు ఎక్కువసార్లు రోజుల్లో కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని, వడదెబ్బ సమస్యలు ఏర్పడినచో దగ్గర్లో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడుకోవచ్చునని వివరించారు. అదే విధంగా వేసవి కాలంలో చేయకూడదని పనులు కూడా పూర్తిగా తెలుసుకోవాలని అందులో ముఖ్యంగా నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదని, ఎండ తీవ్రత, వేడి గాలులు ఉన్న సమయంలో చిన్నపిల్లలు ఆటలు ఆడుకోరాదని, మాంసాహారాన్ని, మద్యపానాన్ని మానేయాలని, వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవకూడదని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి మరియు తేనపదార్థము తీసుకోకూడదని తెలిపారు.అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను, బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# పీఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించండి.

### -ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి. -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 07:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన కల్పించాలని, అదే విధంగా పెండింగ్ ఉన్న ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్లను, హౌసింగ్ ఏఈలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం హౌసింగ్, పిఎం సూర్య ఘర్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 5లక్షల 67వేల విద్యుత్ వినియోగదారులు ఉన్నారని, అందులో 95,747 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా ఇప్పటివరకు 87,632 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటు కు 70వేలు ఖర్చు కాగా అందులో 30 వేలు, రెండు కిలో వాట్ లకు రూ.1.40 లక్షలు ఖర్చు కాగా 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్ల ఏర్పాటుకు రూ.2.10లక్షలు ఖర్చు కాగా 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఫలకల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్ల, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఉత్పత్తి అయిన విద్యుత్ లో వినియోగదారుడు వాడుకున్న కరెంట్ పోగా యూనిట్ కు రూ.2.9 పైసలు చొప్పున వినియోగదారుడికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వీటి ఏర్పాటు కోసం బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డిఈలను కలెక్టర్ సూచించారు. బ్యాంకుల ద్వారా పొందిన రుణాన్ని పది సంవత్సరాల లోపు చెల్లించే వెసులుబాటు వినియోగదారులకు ఉంటుందన్నారు.సోలార్ ప్యానల్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును పవర్ గ్రిడ్ కు పంపించి గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా అందించే విషయాన్ని కూడ వినియోగదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాలో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండా వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్న 25 రోజుల్లోపు ప్రాసెస్ చేసి వినియోగదారుడి ఇంటిపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన 120 మంది వెండర్స్ రిజిస్టర్ అయ్యారని ఏర్పాటు కోసం వారికి సమాచారం ఇచ్చిన వెంటనే ప్యానెల్ లను చెన్నై, బెంగళూరు, హైదరాబాదులో నుండి తెప్పించి వినియోగదారుడికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎస్టీ, ఎస్టీ వినియోగదారుల ఇళ్లను సోలార్ ఫలకల ఏర్పాటు కోసం అద్దె రూపంలో ఇచ్చే అవకాశం




ఉంటుందని అందుకు చదరపు అడుగుకు రూ.1/- చొప్పున రుసుము చెల్లించే అవకాశం ఉంటుందని అందుకు 1 కిలో వాట్ కు 100 చదరపు అడుగులు, 2 కిలో వాట్ల కోసం 200 చదరపు అడుగులు, 3 కిలో వాట్ల కోసం 300 చదరపు అడుగులు స్థలం అవసరం అవుతుందన్నారు. అందుకు వినియోగదారులకు టామ్ టామ్ ద్వారా సదరు విషయాన్ని తెలియజేయాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు. వినియోగదారుడు దరఖాస్తు ఇచ్చిన వెంటనే పోర్టల్ లో నమోదు చేసి 7 రోజుల్లోపు రుణ సదుపాయం అందజేయాలన్నారు. పంట ఋణం పొందిన లబ్ధిదారులకు కూడా ఈ పథకం వర్తించే అవకాశం ఉంటుందన్నారు. వీటి ఏర్పాటు కోసం ఆధార్ కార్డు, విద్యుత్ మీటర్ నంబర్ అవసరం ఉంటుందన్న విషయాన్ని వినియోగదారులకు తెలియజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మే 31వ తేదీలోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి.

జిల్లాలో 9,432 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి గాను మే 31వ తేదీగా లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు 2,461 వేలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా 6,971 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. అందులో ఆళ్లగడ్డలో 1153, బనగానపల్లెలో 1016, డోన్ లో 1452, నందికొట్కూరులో 1087, నంద్యాలలో 363, పాణ్యంలో 161, శ్రీశైలంలో 1739 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక ప్రోత్సాహంపై కూడా వినియోగదారులకు తెలియజేయాలన్నారు. అందులో ఎస్సీ, బిసిలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు, పివిటిజిలకు లక్ష వరకు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు.

## టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలి.

**ఆంధ్రప్రగతి నంద్యాల, ఏప్రిల్ 07:**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నంద్యాల కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీటింగ్ హాల్ నందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఆర్ . వెంకటరమణ అధ్యక్షతన, డిస్ట్రిక్ట్ లేప్రసి, ఎయిడ్స్ అండ్ టీ బి ఆఫీసర్ శ్రీమతి డా శారద బాయి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లా టిబీ ముక్త పంచాయతీ కమిటీ మెంబెర్స్ చే వెరిఫై చేసి, వేయి జనాభాకు సున్నా లేదా ఒకటి కంటే తక్కువ టి బి కేసులు నమోదైన 20 గ్రామపంచాయతీలను 2023-24 %ద% 2024-2025 గాను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా టీబీ ముఖ్ పంచాయతీ గా ఎంపిక కాబడిన గ్రామపంచాయతి లకు టీబీ ఫ్రీ పంచాయతీ సర్టిఫికెట్ తోపాటు గాంధీ ప్రతిమలు, జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టరు శ్రీమతి జి రాజకుమారి ఈ పంచాయతీలకు ప్రశంసిస్తూ, ముందు ముందు ఒక కేసు కూడా లేకుండా అన్ని పంచాయతీలకు సందేశాన్ని ఇచ్చారు, అలాగే టీబీ రహిత జిల్లా గా మార్చేందుకు అందరూ కృషి చేయాలని విలుపునిచ్చారు ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అధికారులు మరియు డిటిసి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం......

### జిల్లా ఎస్పీ. శ్రీ అధిరాజ్ సింగ్ రాణా

**ఆంధ్రప్రగతి నంద్యాల, ఏప్రిల్ 07:**




నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ డ్రైవర్ల కు రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 07:**



కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ మార్గనిర్దేశనలో మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో, సూపర్ఇంటెండెంట్ అఫ్ పోలీస్, నంద్యాల మరియు కుమారి జావలి ఐపీఎస్, అసిస్టెంట్ సూపర్ఇంటెండెంట్ అఫ్ పోలీసు నంద్యాల వారి సహకారంతో రోడ్ సేఫ్టీ పై స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారి ఆధ్వర్యంలో సుమారు 150 మంది స్కూల్ వ్యాన్ మరియు బస్సుల డ్రైవర్లతో రోడ్ సేఫ్టీ అవగాహనా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం, పిల్లలను రవాణా చేసే సమయంలో డ్రైవర్లు పాటించవలసిన రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించడమే. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కలిగే ప్రమాదాల గురించి స్పష్టంగా వివరించారు. అదేవిధంగా వాహనాలలో డాష్ కామ్‌లు మరియు సీసీటీవీ కెమెరాలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం అవసరమని, ఎక్కువ వయసున్న వృద్ధులను డ్రైవర్‌లుగా నియమించకూడదని హెచ్చరించారు. పిల్లల పట్ల ఆచరణలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం, మర్యాదతో ప్రవర్తించాల్సిన బాధ్యత గురించి కూడా చర్చించబడింది. పిల్లల తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం వారి మీద ఉంచే నమ్మకాన్ని గుర్తుచేస్తూ, వారు నిర్వర్తించే పాత్ర ఎంతో కీలకమని వివరించారు. అదనంగా, రోడ్ సేఫ్టీపై అవగాహన పెంచేందుకు వీడియోల ప్రదర్శన కూడా చేయబడింది.

## రోడ్ సేఫ్టీ పై ట్రాఫిక్ పోలీసులు మరియు ఆర్టీసీ సిబ్బంది తో అవగాహన కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 07:**



కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ మార్గనిర్దేశనలో మరియు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల మరియు కుమారి జావలి ఐపీఎస్, అసిస్టెంట్ సూపర్ఇంటెండెంట్ అఫ్ పోలీసు నంద్యాల వారి సహకారంతో ఈరోజు ఉదయం 6:00 గంటలకు నంద్యాల ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ పోలీసు మరియు ఆర్టీసీ సిబ్బందితో కలిసి రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లక్ష్యం ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలు మరియు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం గురించి తెలియజేయడం. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఉల్లంఘనల వివరాలు మరియు వాటి ప్రభావాలను చూపే పోస్టర్లు ఏపీఎస్ఆర్టీసీ బస్సులపై అతికించబడ్డాయి, తద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు, హెల్మెట్‌లు మరియు సీట్ బెల్టులు ధరించడం, వాహనం నడుపుతున్నపుడు మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించడం మరియు స్పీడ్ లిమిట్‌లను పాటించడం వంటి అంశాలపై దృష్టి పెట్టారు. ఈ బస్సులు జిల్లాలోని పలు గ్రామాల మీదుగా ప్రయాణించడంతో, ఈ సందేశం పెద్దఎత్తున ప్రజలకు చేరి అవగాహన పెరుగుతోందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాల్సిందే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 07:



వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న కనీసం ఏ ఒక్క హిందువు కైనా మేలు చేసిన అంశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. కేవలం హిందూ ముస్లింలను మత ప్రతిపాదికన విభజించి బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా.? మోడీ పాలనలో లక్షపైచిలకు రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాటిపై ఏం సమాధానం చెబుతారని, పెరిగిన ధరలను నియంత్రించలేక పోయరన్నారు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నదని పార్లమెంటు ఉభయ సభలలో బిల్లును ఆమోదం చేస్తుందన్నని. ఈ నియంతృత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవ అధ్యక్షులు ఎస్.అబులేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇది ముస్లిం ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం మాత్రమే కాదని, ముస్లింలను దేశానికి శత్రువులుగా చూపే ప్రయత్నం అని అన్నారు వక్ఫ్ బిల్లును ఆమోదించడం అంటే రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరచడమే అన్నారు. ఎస్ డి పి ఐ అధ్యక్షుడు.ఇజస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని టిడిపి, బీహార్ లోని ఆర్జెడి పార్టీలు వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతునిచ్చి చరిత్ర హీనులుగా మిగిలిపోయారన్నారు. ఈ నల్ల చట్టాన్ని కేంద్రం ఉప సంహరించుకునేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ముస్లింలను. ప్రజలను. ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు. ఎస్ డి పి ఐ కార్యదర్శి కరీముల్లా జాను జాగో నాయకులుమహబూబ్బాషా ఇన్సాఫ్ నాయకులు ఎస్ మా భాష. ఫక్రుద్దీన్. ఆలీ. సిపిఐ ఏఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపాలిటీ అవినీతి అక్రమాలను అంతం చేయడమే ఎస్‌డిపిఐ లక్ష్యం






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 07:**

నంద్యాల పట్టణంలోని స్థానిక సాయిబాబా నగర్ ఆర్చి దగ్గర నంద్యాల మునిసిపాలిటీ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల అసెంబ్లీఈ ధర్నా కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుసేన్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీ ని ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ మరియు కొంతమంది అవినీతి సిబ్బంది కలిసి భ్రష్టు పట్టిస్తున్నారని, ఏ ఫైలు ముందుకు వెళ్లాలన్నా ఏ డాక్యుమెంట్ బయటికి రావాలన్న డబ్బుతో ముడిపడి ఉందని, డబ్బే ప్రధానంగా కొంతమంది నంద్యాల మున్సిపల్ అధికారులు పనిచేస్తున్నారని ప్రజలు వాపోతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కలెక్షన్ కింగులా మారి డబ్బులు దోచుకుంటున్నారని ఇటువంటి అవినీతి అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కరీముల్లా గారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కేవలం డబ్బు సంపాదనే ప్రధాన లక్ష్యంగా నంద్యాల ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఇటువంటి అవినీతి అధికారులపై కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత 15 సంవత్సరాల నుండి నంద్యాల మున్సిపాలిటీలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కానీ దీనిపై ఎటువంటి చర్యలు లేకపోవడం బాధాకరమని తెలిపారు. నంద్యాల అసెంబ్లీ నాయకులు అబ్దుల్ కలాం మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలోని అవినీతి అక్రమాలను అంతం చేయడమే ఎస్ డి పి ఐ లక్ష్యం అని , ఇప్పటికీ ప్రభుత్వం మేలుకొనకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. నంద్యాల అసెంబ్లీ కోశాధికారి వీ హనీఫ్ గారు మాట్లాడుతూ ఎస్ డి పి ఐ ఈరోజు నంద్యాల మున్సిపాలిటీ అవినీతిపై రోడ్డుపై ఉండి ప్రశ్నిస్తుందని ప్రజలు సహకరించి ఎస్డిపిఐ నాయకులను మున్సిపల్ కౌన్సిల్లోకి పంపిస్తే అక్కడ ఉండే అవినీతి అక్రమాలను బయటికి తీసి మున్సిపాలిటీని ప్రక్షాళన చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు ఫాసిల్ దేశాయ్, మజీద్ ఖాన్, కరిముల్లా, రిజ్వానాలం తదితర నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 07:**




అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. మొదట నూనె పల్లె బ్రిడ్జి నుండికలెక్టరేట్ కార్యాలయం వరకు రైతులు రైతు కూలీల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఏఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర లేక తాము పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా చేతికి రాకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కోరుకుపోతున్నారని దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు రైతఅ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కూటమి నాయకులు ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక వాటన్నిటిని విస్మరించారని విమర్శించారు కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రారంభ పెట్టుబడిగా 20వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని ఆ వాగ్దానం నేటికీ అమలు కాలేదు అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని పైగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని పదేపదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. తక్షణమే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో రెండువేల ఎకరాలకు సాగునీరు అందించే అలగనూరు రిజర్వాయర్ కు సత్వరమే నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించి త్రాగునీటిని అందించాలని వలసలు నివారించి పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించి ప్రతి కూలీకి 200 రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి గోపాల్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ ఐఎఫ్టియు నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మజీద్మియ రంగనాయకులు పి డి ఎస్ యు నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబునంద్యాల జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రమణయ్య శెట్టి ఎలినాయుడు ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు రైతు కూలి సంఘం నంద్యాల జిల్లా నాయకులు శంకరయ్య రఫీ ఐఎఫ్టియు నంద్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఇర్ఫాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 8 ఏప్రిల్ 2025

# మహిళల సంరక్షణ కొరకు శక్తి యాప్.

## -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 07:** మహిళలు మరియు చిన్నారుల సంరక్షణార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రత్యేకంగా రూపొందించిన "శక్తి యాప్" సేవలను మరింతగా ప్రజలలోనికి తీసుకొని వెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని నంద్యాల జిల్లా శక్తి టీం బృందాలతో నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వారు నిర్వహించవలసిన కార్యాచరణ గురించి జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ ఎస్పీ శక్తి టీం బృందాలతో మాట్లాడుతూ స్కూలు, కాలేజీలు మరియు హాస్టలను సందర్శించి అక్కడి విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో ఫోక్సో చట్టం, మహిళలపై చేరికే నేరాలు, ఈవ్ టీచింగ్, బాల్యవివాహాల నిరోధం, లైంగిక దాడులు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు వారికి శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయాలి.సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించి వారి యొక్క సమస్యలను తెలుసుకుని అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.

అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు ఇతర డిపార్ట్మెంట్లు అనగా ఐసిడిఎస్ , వన్ స్టెప్ సెంటర్ సభ్యులతో పాటు గ్రామ మరియు వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ అవగాహన కల్పించాలి. విజిబుల్ పోల్ సింగ్ నిర్వహించడంతోపాటు క్రైమ్ నిరోధకానికి కృషి చేయాలి. రాత్రి సమయాలలో మహిళలు ఒంటరిగా వెళుతూ ఉంటే వారి వివరాలు తెలుసుకొని అవసరమైతే వారిని వారి ఇంటి వద్ద డ్రాప్ చేసేలా చర్యలు తీసుకోవాలి.డయల్ 100, డయల్ 112, 1930 మొదలగు నంబర్లపై అవగాహన కల్పించాలి.

నంద్యాల జిల్లాలో మహిళలు మరియు చిన్నారుల సంరక్షణార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన శక్తి యాప్ సేవలను నంద్యాల జిల్లాలోని మహిళలు మరియు చిన్నారులకు అందించుటకు ఎస్సై స్థాయి అధికారితో ఒక్కో బృందంలో 06 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఉండేట్లు 05 శక్తి పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఒక్కో పోలీస్ సబ్ డివిజన్ కి ఒక్కో బృందాన్ని కేటాయించి(04 పోలీస్ సబ్ డివిజన్లు), మిగిలిన ఒక బృందం మహిళా పోలీస్ స్టేషన్ ఆధీనంలో ఉంచడం జరిగినది. ఈ బృందాలన్నిటిని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షిస్తూ, వారికి దిశా నిర్దేశం చేస్తారు. ఈ శక్తి పోలీస్ బృందాల వారు నిరంతరం పాఠశాలలు, కళాశాలలు వద్ద గస్తీ నిర్వహిస్తూ విద్యార్థినులు ఎదుర్కొంటున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటారు. మహిళల సంరక్షణ మరియు భద్రతకు సంబంధించి మరేదైనా సమస్యలను కూడా పరిష్కరిస్తారు. వేధింపులు, బెదిరింపులు, గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు అపహరణాలు, ఫోటో మార్ఫింగ్ వంటి సమస్యలను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తారు. శక్తి యాప్ ను గూగుల్ ప్లేస్టోర్ నుండి ఫోన్లలో డౌన్లోడ్ చేసి నిక్షిప్తం చేసుకుని తదుపరి ఎవరికి వారు తమ వ్యక్తిగత సమాచారంతో శక్తి యాప్ నందు రిజిస్టర్ చేసుకోవాలి.అప్పటి నుండి ఈ శక్తి యాప్ సేవలను మనం పొందగలము.

### రాష్ట్రంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పేరులు మరియు ఫోన్ నంబర్లు.

ఆపద సమయాల్లో పోలీస్ వారి సహాయాన్ని కోరడానికి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలు తెలుసుకోవచ్చు. ప్రమాద, అత్యవసర సమయాలలో పోలీస్ స్టేషన్కు వెళ్లకుండానే ఈ శక్తి యాప్ నుండి ఫోన్ ద్వారానే ఫిర్యాదు చేసే అవకాశం వుంది.

ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఆటోలు క్యాబులు లేని ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో సురక్షిత ప్రయాణం కోసం శక్తి యాప్ లోని సేఫ్ ట్రావెల్ అనే ఆప్షన్ ను నొక్కి పోలీస్ కంట్రోల్ రూమ్ వారి సహాయంతో రక్షణ పొందవచ్చు.వేధింపులు, గృహహింస, బలవంతపు వివాహాలు బాల్యవివాహాలు మొదలగు వాటికి సంబంధించి ఫ్యామిలీ కౌన్సిలింగ్ కోరవచ్చు.

ఆపద సమయాల్లో యాప్ ని ఓపెన్ చేసి దానిలో ఉన్న బటన్ నొక్కడం ద్వారా గానీ (లేదా) యాప్ లోని "హ్యాండ్ గెస్చర్" అనే సదుపాయాన్ని ఉపయోగించి ఫోనును అటూ – ఇటూ ఊపి కూడా పోలీస్ వారి సహాయాన్ని పొందవచ్చు.

కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నన్స్ సేవలను ఈ యాప్ లో ఇచ్చిన లింకుద్వారా పొందవచ్చు. వీటితో పాటు అదృశ్యమైన చిన్నారుల ఆచూకీ కనిపెట్టడం, బహిరంగ మద్యపానం, గంజాయి, మాదకద్రవ్యాలు, వినియోగం, పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపైన కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఈ యాప్ ద్వారా మా శక్తి టీం బృందాల వారికి కంప్లైంట్ అందిన కొద్ది నిమిషాల్లోనే బాధితుల వద్దకు చేరుకొని వారికి సహాయం అందించడానికి కృషి చేస్తారు. కావున మహిళలు ఈ శక్తి యాప్ ను తమ ఫోన్లలో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయాలలో పోలీసు వారి సహాయాన్ని పొందవచ్చని సూచిస్తున్నాం.




ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద. జావళి ఆల్ఫోన్స్ , జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ జి. చంద్రబాబు గారు, ఇన్స్పెక్టర్లు శక్తి టీం బృందాలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ విజేత గురు రాజా స్కూల్ సిబ్బంది జట్టు

## -బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ.

### -రన్నర్స్ కప్ అందుకున్న నంద్యాల లయన్స్ క్లబ్. -బెస్ట్ బ్యాట్స్ మన్ షావలి,బెస్ట్ బౌలర్ చంద్రమౌళి.



గురు రాజా స్కూల్ స్టాఫ్ జట్టు కెప్టెన్ షావలి రెడ్డి కి విజేత ట్రోఫీ అందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ.



రన్నర్స్ ట్రోఫీ అందుకుంటున్న నంద్యాల లయన్స్ క్లబ్



బెస్ట్ బ్యాట్స్ మన్ ట్రోఫీ అందుకుంటున్న షావలి రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 07:** నంద్యాల లయన్స్ క్లబ్, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్టాఫ్ జట్టుకు మధ్య ఆదివారం రాత్రి ఫ్లడ్ లైట్స్ లో జరిగిన క్రికెట్ పోటీలలో గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ జట్టు విజేతగా నిలిచి ఫ్రెండ్ షిప్ కప్ ట్రోఫీ కైవసం చేసుకుంది. జట్టుకు 10 ఓవర్ల చొప్పున జరిగిన మూడు మ్యాచ్ లలో కూడా గురు రాజా జట్టు విజేతగా నిలవడం విశేషం. ప్రారంభ మ్యాచ్ లో 5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయానికి కావలసిన 66 పరుగులు సాధించి గురురాజా మ్యాచ్ గెలుచుకుంది. రెండో మ్యాచ్ లో లయన్స్ క్లబ్ 10 ఓవర్లలో 125 పరుగులు చేయగా గురురాజా 8 ఓవర్లలో విజయానికి కావలసిన పరుగులు సాధించింది. చివరి మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన గురు రాజా 127 పరుగులు సాధించగా లయన్స్ క్లబ్ 102 పరుగులు మాత్రమే చేయడంతో గురు రాజా జట్టు మూడో మ్యాచ్ 25 పరుగుల తేడాతో గెలుచుకుంది.టోర్నమెంట్ ముగిశాక జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేత గురు రాజా జట్టు షావలి రెడ్డి కి ఫ్రెండ్షిప్ కప్ ట్రోఫీ, రన్నర్స్ గా నిలిచిన లయన్స్ క్లబ్ కెప్టెన్ మనోహర రెడ్డికి రన్నర్స్ కప్ అందించి అభినందించారు.

మూడు మ్యాచ్ లలో కలిపి 115 పరుగులు సాధించిన షావలి రెడ్డి బెస్ట్ బ్యాట్స్ మన్ గా, మూడు వికెట్లు సాధించి చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేసిన



బెస్ట్ బౌలర్ ట్రోఫీ అందుకుంటున్న చంద్రమౌళి

చంద్రమౌళీశ్వర రెడ్డి బెస్ట్ బౌలర్ గా జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ విధమైన క్రీడా పోటీలు ఉల్లాసం కలిగించి వృత్తి, ఉద్యోగాలలో మరింత మెరుగ్గా రాణించటానికి దోహదపడుతుందన్నారు.



# అధికారిక ఉత్తర్వులు రాలేదు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 07:** గత 5 రోజుల క్రితం ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంటల నష్టం జరిగిన రైతుల వివరాలు సేకరించాలని ఎలాంటి అధికారిక ఉ త్తర్వులు అధికారులకు నేటి వరకు కూడా రాలేదని విశ్వాసనీయ సమాచారం. నంద్యాల జిల్లాలోని మహానంది, బండి ఆత్మకూరు ఇతర మండలాల్లోని గ్రామాల్లో అకాల వర్షాలు పెనుగాలుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. కళ్ళు ఎదుట పంట నష్టం జరిగిన చూస్తూ ఉండిపోయామని కానీ పాలకులు మాత్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి న్యాయం చేస్తారా లేక వదిలేస్తారా అనేది తెలియ రావడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఏ ఒక్క నాయకుడైన ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడమే కాక, రైతులకు మేమున్నామని భరోసా ఇచ్చే నాయకుడితోపాటు, ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటాము అనేవారు కరువు అయ్యారని రైతుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. రైతులపై సవతి తల్లి ప్రేమ ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

# 800 లీటర్ల సారా ఊట ధ్వంసం.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 07:** గడివేముల మండలం ఎల్కే తాండ సమీపంలో 800 లీటర్ల నాటు సారా ఊటను నంద్యాల ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి ధ్వంసం చేసినట్లు నంద్యాల ఎక్సైస్ సీఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇద్దరు వ్యక్తులను గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో 2 బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 11 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై బ్రహ్మయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలవాలి..!

## -ఇంటింటా ఉద్యోగం రావాలి

### ఎపిక్ సిస్టమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 07:** డోన్ మండల పరిధిలోని బి. రామదుర్గం గ్రామం ఇంటింటా ఉద్యోగి నిలిచి జిల్లా లోనే కాకుండా..రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలవాలని ఎపిక్ సిస్టమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్ అన్నారు.గ్రామం లో చదివిన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో సొంతంగా నిర్మించేందుకు ముందుకు వచ్చారు. దీంతో సోమవారం బి.రామదుర్గం గ్రామ గ్రంథాలయం శంకుస్థాపనకు గ్రామ సర్పంచ్ కె.ఆలంకొండ నాగన్న అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎపిక్ సిస్టమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్ శంకుస్థాపన శిలాఫలకాన్ని,హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్,హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ హిమజ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ హిమజ లు మాట్లాడుతూ రాష్ట్రంలో




రాయలసీమ గ్రామాలంటేనే కరువు కాటకాలకు నిలయంగా మారి...ఫ్యాక్షన్ కు పునాదులుగా ఉంటాయన్నారు. అలాంటిది మండలానికి చివరి గ్రామమైన బి. రామదుర్గ గ్రామం ఏలాంటి నీటిపారుదల లేని మెట్ట భూములున్న గ్రామమని,అందరూ వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారన్నారు. తమ జీవితం తమ పిల్లలకు రాకూడదన్న ఉద్దేశంతో పిల్లలను చక్కగా చదివించుకుని పట్టుదల కృషితో ఉద్యోగులుగా మార్చిన ఘనత తల్లిదండ్రులకు దక్కిందన్నారు. చిన్న గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు ఉండడం అభినందనీయమన్నారు. 350 కుటుంబాలను రామదుర్గం గ్రామంలో దాదాపు 80 ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు ఉండడం అభినందించదగ్గ విషయమన్నారు. దాతల సహకారంతో పూర్వ విద్యార్థుల నేతృత్వంలో జరిగే గ్రంథాలయ భవనానికి తమవంతుగా ఆర్థిక సాయం అందిస్తామని ముందుకు వచ్చారు. అదేవిధంగా ప్రారంభించిన తర్వాత విద్యార్థులకు పోటీపరుచుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు ఉచితంగా ఇస్తామని డాక్టర్ హిమజ తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పూర్వ విఆర్ఓ అప్పాల పెద్ద పుల్లారెడ్డి, పూర్వ విద్యార్థి ఎద్దు పెంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కె. రామాంజనేయులు, గ్రంథాలయం స్థలదాతలు వడ్డూరి సూర్యనారాయణ రెడ్డి, వడ్డురి గిడ్డారెడ్డి, ఎథిక్స్ ఎపిక్స్ సిస్టం ప్రతినిధి భరత్ కుమార్, గ్రామ పూర్వ విద్యార్థి ఆశిష్ ఇన్ఫ్రా కాన్ ప్రాజెక్టు, హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆలంకొండ రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు,రిటైర్డ్ ఆర్ టి సి ఎంప్లాయ్ కె. అలంకొండ మేఘ వర్ధుడు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి అప్పాల వెంకటేశ్వర్ రెడ్డి, పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా పూర్వ కార్యదర్శి కె ఉబ్బ పెద్దపకీరప్ప, మాజీ ఎం పి టి సి అలంకొండ జయరాముడు, పూర్వ గురువు పి. కాశీమన్న పాల్గొని ప్రసంగించారు. సభ లో గ్రామ ఉప-సర్పంచ్ కె.చంద్రప్ప సుంకన్న పాల్గొనగా పూర్వ విద్యార్థి,న్యాయవాది కె.ఉబ్బ చిన్న పక్కీరప్ప ముందుగా స్వాగతం పలికి వేదిక పై ఆహ్వానించారు.

# డిగ్రీ కళాశాలకు స్థలాన్ని కేటాయించి నిర్మించాలి.




**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 07:** పాణ్యం మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు 5ఎకరాలు స్థలం కేటాంచి నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలనీ ఎన్ ఎస్ యు ఐ బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పాణ్యం మండలం లో తాశీల్దార్ కి నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ ఎస్ యు ఐ బత్తిని ప్రతాప్ వ్రాయునది ఏమనగా! అయ్యా! పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పటు చేయాలని విద్యార్థి ప్రజా సంఘాలు ఎన్నో పోరాటాలు ధర్నాలు చేస్తే గత మూడు సంవత్సరాల కిందట పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. ఇప్పుడు దాదాపుగా 70 మంది స్టూడెంట్స్ ఉన్నారు. పేరుకు మాత్రమే కాలేజీ కానీ అందులో పరికరాలు లేవు, సరై న ల్యాబ్ లు లేవు విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు లేవు, త్రాగుటకు నీరు లేదు ముఖ్యంగా మహిళలకు బాత్రూములు లేవు లైబ్రరీ లేదు చాలా ఇబ్బందులు పడుతున్నాం. పక్కలో ఉన్న స్కూలుకు సంబంధించిన వి రెండు రూములు కలవు. అవి ఇప్పించాలని కోరుతున్నాం, కానీ మాకు ఇచ్చిన రూములు కూడా పైన పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి . మేము పాఠాలు శ్రద్ధగా వినలేకపోతున్నాం. పైనుండి పెచ్చులు ఊడి మా మీద ఎప్పుడెప్పుడు పడతాయో అని భయంతో ఉంటున్నాము. విషయం: పక్కలో ఉన్న స్కూలుకు సంబంధించిన రూమ్స్ ఖాళీగా ఉన్నాయి. అవి మాకు ఇప్పించగలరని ర్యాలీ నిర్వహించి దర్న చేయడం జరిగింది తరువాత ఎమ్మార్వో నరేంద్ర నాథ్ రెడ్డి కి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది మా డిమాండ్స్ : 1.పాణ్యం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించి నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలి 2. పాణ్యం లో 5వ తరగతి నుండి పీజీ వరకు మహిళా సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి 3. మౌలిక సదుపాయాలు కల్పించాలి 4. ఖాళీగా ఉన్న అధ్యాపకులను నియమించి.( సీనియర్స్ అనుభవం ఉన్న అధ్యాపకులని నియమించాలి ) 5 కాలేజీకి ప్రత్యేకమైన లైబ్రరీ ఏర్పాటు చేయాలి6. విద్యార్థులకు కంప్యూటర్లు ఏర్పాటు చేయాలి .ఈ కార్యక్రమం లో మండలం నాయకులు రాజు, వేణు,విగ్నేష్, శ్రీరామ్ మహిళావిద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్కెట్లో మండే మంటలు

## భారీగా నష్టపోయిన సూచీలు - సెన్సెక్స్ 3వేలు...నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం

ముంబై,,ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు



సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్జ్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# కాటసాని రాంభూపాల్ రెడ్డి ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 07:**
కర్నూలు జిల్లా కల్లూరు మండలం కొంగనపాడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని భక్తుల రథోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.. ఈ రథోత్సవానికి వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరు కావాల్సి ఉంది.అయితే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారిని రథోత్సవంలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమని పోలీసులు అనవసరంగా అడ్డుకుంటున్నారని పార్టీ వర్గాల ఆరోపిస్తున్నాయి.ఇటువంటి చర్యలు ప్రజాస్వామానికి వ్యతిరేకంగా ఉన్నాయని ప్రభుత్వ యంత్రాగాని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని నేతలు ఆరోపిస్తున్నారు.అనంతరం మీడియాతో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడారు.





# రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

## సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతిఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :):రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

..........................................................................ద

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి



అమరావతిఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :
గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్టులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.

# కుక్క దాడిలో మృతి చెందిన బాలుడు

## కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

## వీధి కుక్కల సంతతి పెరగకుండా పకడ్బందీగా స్టెరిలైజేషన్

## ముందు జాగ్రత్త చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి,ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ పక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గుంటూరు తరహా ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.



# సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

## మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్

అమరావతి,ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :: మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంధ్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని



అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# నర్సింగ్ విద్యాసంస్థలను ప్రక్షాళన చేయాలి

## అవినీతి, అక్రమాలపై దృష్టి సారించాలి -హెచ్.పి.సి చైర్మన్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,ఏప్రిల్ 0 7 ఆంధ్ర ప్రగతి :
రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణను నియమాలకనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖామంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ విషయాలను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త చైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావుకు మంత్రి ఈ మేరకు సూచించారు. నూతన చైర్మన్ గాబాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు సోమవారం నాడు మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలను చర్చించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికొచ్చాయని మంత్రి వివరించారు. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 560 విద్యా సంస్థల్లో,ఏడాదికి 30,000 మంది నర్సులు ఉత్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా



మొత్తంలో దాదాపు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ సమయంలో భారతీయ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని, దీని పరిణమాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. గత పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కేవలం 15 నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటుకు మాత్రమే లోతైన పరిశీలన అనంతరం అనుమతించదని తెలిపారు. పేరెంట్ హాస్పిటల్ లేకుండా కొత్త సంస్థల ఏర్పాటు- కోసం తనపై ఒత్తిడి వచ్చినా అనుమతించడానికి తిరస్కరించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చిరునవ్వుతో రోగులకు సేవలందిచాల్సిన నర్సుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, అటువంటి నర్సులను తయారు చేసే విద్యా సంస్థల ఏర్పాటు-, వాటి నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటు-చేసుకుంటే అవాంఛనీయ పరిణామాలు ఎదురువుతాయని, అందువల్ల వాటిని అడ్డుకోవాలని మంత్రి హెచ్.పి.సి. చైర్మన్ ను కోరారు. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారాన్నందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా సరైన పర్యవేక్షణ లోపిస్తోందని, ఈ దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ సూచించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు వాటి నిర్వహణకు సంబంధించి హెచ్.పి.సి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్, డి.యమ్. ఇల మధ్య సరైన సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేలా తగు చర్యలు చేపట్టాలని

# ఛేదనలో ముంబై బోల్తా



## ఆఖరి ఓవర్‌లో అద్భుతం
## విరాట్, రజత్ హాఫ్ సెంచరీలు
## పోరాడి ఓడిన ముంబై రాణించిన తిలక్



ముంబై: ఐపీఎల్ అభిమానులకిది అదిరిపోయే మ్యాచ్. బ్యాటింగ్‌లో చెలరేగిన బెంగళూరు ప్రత్యర్థి ముంబై ముందు 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచినా.. ఆఖరి బంతి వరకూ ఉత్కంఠను రేకెత్తించింది. ఓ దశలో ముంబై ఓటమి లాంఛనమే అనిపించినా తిలక్ వర్మ (29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 56), హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 42)ల దంచుడు ఆర్‌సీబీలో గుబులు రేపింది. కానీ కీలక దశలో వారి వికెట్లు తీసి తిరిగి పోటీలోకి రావడంతో పాటు, చివరి ఓవర్‌లో స్పిన్నర్ క్రునాల్ (4/45) మూడు వికెట్లు పడగొట్టి ఆర్‌సీబీని గట్టెక్కించాడు. దీంతో సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో రజత్ సేన 12 పరుగుల తేడాతో నెగ్గింది. అలాగే వాంఖడేలో ఈ జట్టు పదేళ్ల తర్వాత గెలవడం మరో విశేషం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 5 వికెట్లకు 221 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), దేవ్‌దత్ (22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 37), రజత్ పటీదార్ (32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), జితేశ్ (19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 40 నాటౌట్) చెలరేగారు. హార్దిక్, బౌల్ట్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ముంబై 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసి ఓడింది. హాజెల్‌వుడ్, యష్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రజత్ పటీదార్ నిలిచాడు.

**చివర్లో బోల్తా:** భారీ ఛేదనలో ముంబై ఆరంభం నుంచే ఇబ్బందిపడింది. ఆర్‌సీబీ బౌలర్లు కట్టడి చేయడంతో ఓపెనర్లు రోహిత్ (17), రికెల్టన్ (17) తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు. అటు విల్ జాక్స్ (22)తో కలిసి సూర్యకుమార్ (28) మూడో వికెట్‌కు 41 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే సూర్య భారీ షాట్లు ఆడేందుకు కష్టపడ్డాడు. రెండు క్యాచ్ అవుట్స్ ప్రమాదం నుంచి తప్పించుకున్న తను చివరకు 12వ ఓవర్‌లో యష్‌కు చిక్కాడు. అప్పటికి స్కోరు 99/4గా ఉండడంతో ఇక ముంబైకి భారీ ఓటమి ఖాయమనిపించింది. కానీ ఈ దశలో తిలక్, హార్దిక్ బ్యాట్లు ఝుళిపించి వణుకు పుట్టించారు. 13వ ఓవర్‌లో తిలక్ 6,4,4.. 14వ ఓవర్‌లో హార్దిక్ 6,4,6,4తో మొత్తంగా 39 పరుగులు రావడంతో మ్యాచ్ ముంబై వైపు తిరిగింది. అలాగే తిలక్ 16వ ఓవర్‌లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. కానీ అంతా సవ్యంగా సాగుతున్న దశలో ముంబై వరుస ఓవర్లలో ఈ ఇద్దరి వికెట్లను కోల్పోయింది. సమీకరణం 6 బంతుల్లో 19 రన్స్‌కి చేరింది. అయితే క్రునాల్ ఆరు పరుగులే ఇచ్చి శాంట్నర్ (8), చాహర్ (0), నమన్ (11)ల వికెట్లు తీసి ఆర్‌సీబీని సంబరాల్లో ముంచాడు.

**ఆరంభం నుంచే దంచుడు:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీ జట్టు స్కోరు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఓపెనర్ విరాట్ అనూహ్యంగా ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగగా, దేవ్‌దత్, కెప్టెన్ రజత్, జితేశ్ కూడా అదరగొట్టడంతో బెంగళూరు భారీ స్కోరందుకుంది. చివరి ఐదు ఓవర్లలో జట్టు 70 పరుగులు సాధించింది. బుమ్రా ఒక్కడే కాస్త కట్టడి చేశాడు. అయితే తొలి ఓవర్ రెండో బంతికే ఓపెనర్ సాల్ట్ (4)ను పేసర్ బౌల్ట్ బౌల్డ్ చేసినా.. జట్టు ఆటలో మాత్రం జోరు తగ్గలేదు. ముంబైపై బెంగళూరు తమ అత్యధిక పవర్‌ప్లే స్కోరు (73/1)ను సాధించింది. పడిక్కళ్‌ను స్పిన్నర్ విఘ్నేష్ అవుట్ చేసి రెండో వికెట్‌కు 52 బంతుల్లోనే 91 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పెట్టాడు. అనంతరం 10-13 ఓవర్ల మధ్య పరుగులు నెమ్మదించాయి. అయితే శాంట్నర్ ఓవర్‌లో 20 పరుగులు రావడంతో తిరిగి లయ అందుకుంది. తర్వాతి ఓవర్‌లోనే విరాట్, లివింగ్‌స్టోన్ (0)లను హార్దిక్ అవుట్ చేశాడు. కానీ డెత్ ఓవర్లలో పటీదార్‌కు జితేశ్ జత కలవడంతో ముంబై బౌలర్లు గతి తప్పారు. 16వ ఓవర్‌లో జితేశ్ 4,6 రజత్ 4తో బౌల్ట్ 18 రన్స్ సమర్పించుకున్నాడు. ఇక ఆ తర్వాత పటీదార్ 6,6,4తో 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. హార్దిక్ వేసిన ఈ 17వ ఓవర్‌లో ఏకంగా 23 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్‌లో జితేశ్ రెండు సిక్సర్లతో స్కోరు 200 దాటగా రజత్ వికెట్‌ను కోల్పోయింది. వీరి మధ్య ఐదో వికెట్‌కు 69 పరుగులు జత చేరాయి. చివరి ఓవర్‌లో బుమ్రా 8 పరుగులే ఇచ్చి కాస్త ఊరటనిచ్చాడు.




# టీ20 క్రికెట్లో చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లి

**ముంబయి ఇండియన్స్ పై కోహ్లి అర్ధసెంచరీ**
**టీ20 క్రికెట్లో 13 వేల పరుగులు పూర్తి**
**అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన తొలి భారత బ్యాటర్ గా రికార్డు**

ముంబయి వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి అద్భుతమైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 13,000 పరుగులు చేసిన భారత బ్యాట్స్ మన్ గా చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 13 వేల పరుగులు చేసిన తొలి భారత క్రికెటర్‌గా కూడా నిలిచాడు. కోహ్లి 386 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత అందుకున్నాడు. నేటి మ్యాచ్‌లో కోహ్లి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ బాది అభిమానులను అలరించాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

**టీ20 క్రికెట్లో 13,000 పరుగులు చేసిన ఆటగాళ్లు**

1. క్రిస్ గేల్- 14,562 పరుగులు (381 ఇన్నింగ్స్ లు)
2. అలెక్స్ హేల్స్- 13,610 పరుగులు (474)
3. షోయబ్ మాలిక్- 13,557 పరుగులు (487)
4. కీరన్ పొలార్డ్- 13,537 పరుగులు (594)
5. విరాట్ కోహ్లి- 13,050 పరుగులు (386)

# టాంజానియా చరిత్ర

## తొలిసారి అండర్-19 కు అర్హత




న్యూఢిల్లీ: ఆఫ్రికా క్రికెట్ జట్టు టాంజానియా చరిత్ర సృష్టించింది. తొలిసారి అండర్-19 వరల్డ్‌కప్‌నకు అర్హత సాధించింది. నైజీరియాలో జరిగిన అండర్-19 వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌లో ఆరు జట్ల రౌండ్ రాబిన్ లీగ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ టాంజానియా విజయాలు సాధించింది. ఈ క్రమంలో 2026లో జరిగే జూనియర్ వరల్డ్‌కప్‌నకు అర్హత సాధించిన 12వ జట్టుగా టాంజానియా నిలిచింది. 16 జట్ల టోర్నీలో ఆతిథ్య జట్టుగా జింబాబ్వేతోపాటు గత టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేసిన 10 జట్లు నేరుగా క్వాలిఫై అయ్యాయి. ఆసియా, ఈస్ట్ ఆసియా పసిఫిక్, ఐరోపా, అమెరికా రీజియన్ల నుంచి ఒక్కో జట్టు అర్హత సాధించాల్సి ఉంది.

# ఇషాంత్‌కు జరిమానా

హైదరాబాద్: గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అంతేకాకుండా ఓ డీమెరిట్ పాయింట్ కూడా అతడి ఖాతాలో చేరింది. ఆదివారం సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాంత్ ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.2 రూల్‌ను అతిక్రమించినట్టు తేలింది. క్రికెట్ సామగ్రి, జెర్సీ, మైదానంలోని వస్తువులను అగౌరవపర్చడం దీనికిందికి వస్తుంది. రెఫరీ శ్రీనాథ్ విధించిన ఈ జరిమానాను ఇషాంత్ అంగీకరించాడు.



# విడాకులు తీసుకోబోతున్న మేరీకోమ్...



మన దేశానికి గర్వకారణమైన దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ తన 20 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలకబోతున్నారు. మేరీకోమ్ దంపతులు విడాకులు తీసుకోబోతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. మేరీకోమ్, ఆమె భర్త ఓన్లర్ కరుంగ్ విడాకులు తీసుకోబోతున్నారట. త్వరలోనే విడాకుల ప్రక్రియ ప్రారంభం కానుందని సమాచారం.

2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత భార్యాభర్తల మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయని చెబుతున్నారు. ఆ ఎన్నికల్లో మేరీకోమ్ భర్త పోటీ చేసి ఓడిపోయారు. దీంతో, వీరికి భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. భార్యాభర్తల మధ్య విభేదాలకు ఇది కారణమయింది. అప్పటి నుంచి ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారనే వార్తలు ఇంతకుముందే వచ్చాయి. ప్రస్తుతం మేరీకోమ్ తన నలుగురు పిల్లలతో కలిసి ఫరీదాబాద్ లో ఉండగా... ఆమె భర్త మరికొందరు కుటుంబసభ్యులతో కలిసి ఢిల్లీలో ఉంటున్నారు.

మరోవైపు, భర్తకు దూరంగా ఉన్న మేరీకోమ్ తన బిజినెస్ పార్టనర్ హితేశ్ చౌదరీతో రిలేషన్ లో ఉన్నారనే వార్తలు వచ్చాయి. మేరీకోమ్ ఫౌండేషన్ కు ఆయన ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారనే వార్తలు వస్తున్న తరుణంలో... తన సోషల్ మీడియాలో వరుసగా మేరీకోమ్ ఫొటోలను షేర్ చేస్తూ ఆ వార్తలకు హితేశ్ బలం చేకూరుస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... హితేశ్ చౌదరి భార్య కూడా ఓ బాక్సర్ అని తెలుస్తోంది.

# నాన్నంటే ఎంతో భయం



న్యూఢిల్లీ: చిన్నప్పుడు తనకు నాన్న పాన్ సింగ్ అంటే ఎంతో భయమనే విషయాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ బయటపెట్టాడు. ఆయన వల్లే ఎంతో క్రమశిక్షణతో కూడిన జీవితం అలవాటైందని తెలిపాడు. తన కెరీర్‌ను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పాడు. 'నాన్న ఎంతో కఠినంగా ఉండేవారు. కానీ, ఎన్నడూ కోప్పడలేదు. ఎప్పుడూ సమయపాలన పాటించే వారు. అది నాకు కూడా అలవడింద'ని తెలిపాడు. తన తండ్రి వల్లే జీవితంలో ఎప్పుడూ అభద్రతా భావానికి గురికాలేదన్నాడు.

# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.

# బాలీవుడ్ లో తెలుగమ్మాయి

ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో సౌత్ భామలు కూడా సత్తా చాటుతోన్న సంగతి తెలిసిదే. స్థానిక భామల నుంచి పోటీ ని ఎదుర్కొని హిందీ పరిశ్రమలో గొప్ప అవకాశాలు అందుకుంటున్నారు. హిందీ మార్కెట్ స్టార్ భామలకు ఏ మాత్రం తీసిపోకుండా రప్పాడిస్తున్నారు. సమంత, రష్మికా మందన్నా, కీర్తి సురేష్ ఇప్పటికే లాంచ్ అయి కొన్ని సినిమాలు కూడా చేసారు. ఇటీవలే తెలుగు అమ్మాయి శ్రీలీల కూడా ఓ ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. తాజాగా ఇదే వరుసలో మరో హైదరాబాద్ బ్యూటీ బాలీవుడ్ కి వెళ్తోంది. 'మల్లేశం'తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్య నాగళ్ల గురించి పరిచయం అవసరం లేదు. ఇప్పటికే తెలుగులో కొన్ని సినిమాలు చేసింది. నటిగా తనకంటూ ఓ ఐడెంటిటీని సంపాదించుకుంది. ట్యాలెంటెడ్ బ్యూటీగా ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇంకా అమ్మడి ట్యాలెంట్ కి తగ్గ సరైన ఛాన్సులు పడలేదు. పడితే తానేంటో ప్రూవ్ చేసేది. అయితే అంతకంటే ముందే బాలీవుడ్ అమ్మడిని పిలిచింది. ఏక్తా ఫిలింస్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలోనే అవకాశం అందుకుంది. అనన్య ప్రధాన పాత్రలో రాకేష్ జగ్గి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ఇప్పటికే షూటింగ్ మొదలైంది. ఇందులో అనన్య గిరిజన యువతి పాత్ర పోషిస్తుంది. అంటే డీగ్లామర్ గా తెరపై కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి అంటే రవిక ధరించరు. కేవలం సెమీసారీలో కనిపించాల్సి ఉంటుంది. గిరిజన యువతి ఆహార్యంలో ముస్తాబవ్వాల్సి ఉంటుంది. ఇంతవరకూ అనన్యకి పూర్తి స్థాయిలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు దక్కలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో కనిపించినా ఇలా వచ్చి అలా వెళ్లిపోయే పాత్రలకే పరిమితమైంది. నటిగా సరైన కంటెంట్ ఉన్న చిత్రం పడలేదు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ వచ్చిన అవకాశం గొప్పదే. నటిగా తనని తాను ఆవిష్కరించుకోవడానికి అవకావం ఉంది. కాకపోతే పాత్ర విషయంలో కాస్త తెగించి నటించాల్సి ఉంటుంది.



# విజయ్, రష్మిక ఒమన్‌లో ఎంజాయ్



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు.

# ముంబాయిలో ఓదెల-2 హంగామా

నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. 'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్‌లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.



# రామ్ చరణ్ 'పెద్ది' గ్లింప్స్ సెన్సేషన్ రికార్డు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మూవీ ఫస్ట్ షాట్ సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. యూట్యూబ్‌లో 31 మిలియన్లకు పైగా వ్యూస్‌తో ప్రస్తుతం నంబర్ వన్‌గా ఉంది. ఈ క్రమంలో ఈ గ్లింప్స్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. విడుదలైన 24 గంటల్లో అత్యధిక వ్యూస్ (31.15 మిలియన్లు) రాబట్టిన తెలుగు గ్లింప్స్‌గా నిలిచింది. అంతకుముందు ఈ రికార్డు జూనియర్ ఎన్‌టీఆర్ దేవర (26.17 మిలియన్లు) పేరిట ఉండగా... పెద్ది 18 గంటల్లోనే చెరిపేసింది. అయితే, దేవరకు 7 లక్షలకుపైగా లైక్స్ వస్తే... పెద్దికి మాత్రం 4 లక్షలకు పైగా వచ్చాయి. 'పెద్ది' షాట్ ఔట్ ఆఫ్ ది పార్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో మెగా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ గ్లింప్స్ ఆఖర్లో చెర్రీ షాట్ ఆడిన సీన్ అదిరిపోయిందంటున్నారు.ఇక బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ పుట్టినరోజున పెద్ది విడుదల కానుంది.

